క్లుప్తంగా

అంబేడ్కర్ సంఘం కోరటపల్లి కమిటీ




మేకల ప్రశాంత్, దాసరి రమేశ్

రామడుగు: మండలంలోని కోరటపల్లి అంబేద్కర్ సంఘం నూతన కమిటీని మాజీ ఎంపీపీ కలిగేటి కవితలక్ష్మణ్, మాజీ సర్పంచ్ మన్నే దర్శన్‌రావు, మేకల ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవాధ్యక్షుడిగా మన్నె కిషన్‌చందర్, సలహాదారుడిగా మేకల విజేందర్, అధ్యక్షుడిగా మేకల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా దాసరి రమేష్, ఉపాధ్యక్షులుగా చిలుముల హరీష్, మేకల కిరణ్, కోశాధికారిగా సుమన్, కార్యదర్శిగా మేకల అభిషేక్, సహాయ కార్యదర్శిగా గడ్డం రాజు, కార్యవర్గ సభ్యులుగా సుధీర్‌కుమార్, సతీష్, శ్రీకాంత్, మహేష్, శ్రీకాంత్, విక్రమ్, సంతోష్, వినికుమార్‌ను సభ్యులు ఎన్నికయ్యారు.

హుజూరాబాద్ ఆర్టీసీ డిపో జేఏసీ చైర్మన్‌గా టీఎస్ సింగ్



టీఎస్ సింగ్

హుజూరాబాద్: హుజూరాబాద్ ఆర్టీసీ బస్సు డిపో జేఏసీ చైర్మన్‌గా టీఎంయూ నాయకుడు టీఎస్ సింగ్‌ను కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా జి.శ్రీనివాస్, కన్వీనర్‌గా సాదుల కిషోర్, కో–కన్వీనర్లుగా వి. ప్రభాకర్, జి.రమేష్, వి.రాములు, సీహెచ్ రమేశ్‌తో పాటు సలహాదారులను ఎన్నుకున్నారు. అనంతరం టీఎస్ సింగ్ మాట్లాడుతూ.. ఈనెల 7న తలపెట్టిన ఆర్టీసీ సమ్మెలో కార్మికులు పాల్గొనాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని గురువారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ రవి తెలిపారు. మండలంలోని గంద్రపల్లి గ్రామానికి చెందిన గాద మల్లేశ్ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టణంలో పట్టుకొని కేసు నమోదు చేశామని సీఐ వివరించారు.

ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న మాజీ ఎంపీపీ, తదితరులు

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్‌కు చెందిన హమాలీ మైలారం రాజయ్య ఇటీవల మృతిచెందాడు. గురువారం ఆయన భార్య లక్ష్మికి హమాలీ సంఘం తరపున మేడేను పురస్కరించుకొని రూ.15 వేలు అందించారు. బీఆర్‌ఎస్ రజతోత్సవం పురస్కరించుకొని నాయకుల సహకారంతో విరాళం సేకరించి మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్రె శ్రీనివాస్, ముద్దసాని రంగయ్య, మ్యాకల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టడం హర్షణీయం

చిగురుమామిడి: దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టనున్నామని కేంద్రం మంత్రి అశ్వినీవైష్ణవ్ ప్రకటించడం హర్షించదగిన విషయమని మాజీ జెడ్పీటీసీ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్ అన్నారు. గురువారం చిగురుమామిడిలో మాట్లాడారు. కేంద్రం కులగణన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని బీసీ సంఘాలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయన్నారు. ఢిల్లీలోని జంతమంతర్ వద్ద నిర్వహించిన అఖిలపక్ష ధర్నా కూడా కులగణన చేపట్టాలని నిర్వహించిన ఫలితంగానే కేంద్రం నేడు ప్రకటన చేసిందన్నారు. కులగణనకు నిర్దిష్ట కాలపరిమితి, తగిన బడ్జెట్ కేటాయించాలని కోరారు. సమావేశంలో పలువురు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బ్రిడ్జికోర్సు శిక్షణ ప్రారంభం

కరీంనగర్‌టౌన్: నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో బీఏఎంఎస్ డాక్టర్లకు 60రోజులపాటు జరిగే బ్రిడ్జికోర్స్ శిక్షణను గురువారం ప్రభుత్వ ప్రధానాసుపత్రిలో డీఎంహెచ్‌వో వెంకటరమణ, గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ వీరారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో నైపుణ్యం పెంపొందించడం ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న బీఏఎంఎస్ ఎంఎల్‌హెచ్‌పీలకు విడతల వారీగా శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్లు సన జవేరియా, నవీన, ఎన్‌హెచ్‌ఎం డీపీవో స్వామి పాల్గొన్నారు.

సీపీవోగా కిషన్ రావు

కరీంనగర్ అర్బన్: జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వెల్ది కిషన్ రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



జమ్మికుంటలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న హమాలీ సంఘం నాయకులు, తదితరులు



ఇల్లందకుంట: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

హుజూరాబాద్ : నియోజకవర్గ వ్యాప్తంగా మే డే గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ కార్మిక జెండా ఎగురవేశారు. తపాల కార్యాలయ ఆవరణలో గ్రూప్–సీ బ్రాంచ్ అధ్యక్షుడు పోలు రవికుమార్, ఆర్టీసీ డీపో కార్యాలయ ఆవరణలో ఆర్టీసీ డిపో చైర్మన్ టీఎస్‌సింగ్ జెండాను ఎగురవేశారు. నాయకులు మాట్లాడుతూ. కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు.

సైదాపూర్: మండల కేంద్రంలో సీపీఐ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేఖ కార్యక్రమాలు చేపడుతున్నాయని సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు బత్తుల బాబు ఆవేదన వ్యక్తంచేశారు.

ఇల్లందకుంట: సీఐటీయూ కార్మిక విభాగం ఇల్లందకుంట మండల కమిటీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శ్రీరాములపల్లి, వంతడ్పుల, ఇల్లందకుంట గ్రామాల్లో సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. జిల్లా నాయకుడు చెల్పూరి రాము మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జమ్మికుంట: పట్టణం, మండలంలోని గ్రామాల్లో మే డే ఘనంగా నిర్వహించారు. కార్మికులు మోత్కులగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ర్యాలీ చేపట్టారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు శీలం అశోక్, రైస్ మిల్లు ఆపరేటర్స్‌శాఖ ఆధ్వర్యంలో కమిటీ సభ్యుడు దండిగారి సతీశ్ సీఐటీయూ జెండా ఆవిష్కరించారు.

చొప్పదండి: కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చొప్పదండి, గుమ్లాపూర్‌లో జెండాలు ఎగురవేశారు.

రామడుగు: మండలంలో సీపీఐ ఆధ్వర్యంలో ఎర్ర జెండాలను ఎగరవేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోయ్యడ సృజన్‌కుమార్ మాట్లాడుతూ... హక్కుల సాధన కోసం కార్మికలోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

గంగాధర: మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో హమాలీలు జెడా ఆవిష్కరణ చేయగా మధురానగర్ చౌరస్తాలో సెంట్రింగ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

మానకొండూర్: మండల కేంద్రంలో హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు చొదరి సంపత్ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు కనీస వేతనం, బీమా సౌకర్యం, ఈఎస్ఐ పథకాలను కేంద్రప్రభుత్వం అమలు చేయకుండా పూర్తిగా హరిస్తోందన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం సీపీఐ కార్యాలయం ఎదుట సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి జెండా ఎగురవేశారు. ఏరడపల్లి, ముత్తారం గ్రామానికి చెందిన 68 మంది సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో ఏఐటీయూసీలో చేరారు.

చిగురుమామిడి: మండలంలోని పలు గ్రామాల్లో మే డే ఘనంగా నిర్వహించారు. హమాలీ, తాపీ, భవన నిర్మాణ రంగాల కార్మికులు ఏఐటీయూసీ, సీఐటీయూసీ జెండాలను ఎగురవేశారు.

గన్నేరువరం: మండలంలోని వివిధ గ్రామాల్లో సీపీఐ అనుబంధ సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించారు. గన్నేరువరంలో కార్మికులు ఎల్లయ్య, వేణు, శ్రీనివాస్, గునుకుల కొండాపూర్‌లో మల్లయ్య, అనిల్, జంగపల్లిలో సంపత్, హన్మాజిపల్లెలో శ్రీనివాస్, కనుకయ్య, ఖాసీంపేటలో మల్లయ్య, లచ్చయ్య, చాకలివానిపల్లె ఆశోక్, పారువెల్లలో కొమురయ్య, శేఖర్‌రెడ్డి, మైలారంలో సంపత్ జెండా ఎగురవేశారు. ఎని మిది గంటల పని కోసం అనేక పోరాటాలు చేశారని, కార్మికుల త్యాగానికి ప్రతీకగా మే డే అన్నారు.



గన్నేరువరంలో...



మానకొండూర్‌లో సంపత్



చిగురుమామిడి: బొమ్మనపల్లిలో..



శంకరపట్నం: కేశవపట్నంలో



శంకరపట్నం: మాట్లాడుతున్న వెంకటస్వామి



చొప్పదండి: జెండా ఎగురవేస్తున్న నాయకులు



రామడుగు: గోపాల్‌రావుపేటలో సృజన్‌కుమార్



గంగాధర: సెంట్రింగ్ ఓనర్స్ అసోసియేషన్.

సన్మానం



జూనియర్ సివిల్ జడ్జి బత్తుల మానసను సన్మానిస్తున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన బత్తుల మానస జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైనందున గురువారం బీసీ, ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. కార్యక్రమంలో నాయకులు కట్కూరి రాజేందర్, సంకోజుల రాజయ్య, గోస్కుల మధుకర్, మాము నూరు ప్రవీణ్, తాటిపాముల కనకయ్య, సంకోజు రాజయ్య, సబ్బని రాజేందర్, కామెర లక్ష్మణ్, ఆకునూరి అచ్యుత్ తదితరులున్నారు.

సమాచారం

బాధ్యతలు స్వీకరణ

మానకొండూర్‌రూరల్: మానకొండూర్ తహసీల్దార్‌గా కె. విజయ్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన రాజేశ్వరి రామడుగు మండలానికి బదిలీపై వెళ్లారు. భూ సమస్యలపై మండలంలోని రైతులు, ప్రజలు నేరుగా వచ్చి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

రామడుగు తహసీల్దార్‌గా..

రామడుగు: రామడుగు తహసీల్దార్‌గా బి.రాజేశ్వరీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన వెంకటలక్ష్మి కొత్తపల్లికి బదిలీపై వెళ్లారు. మానకొండూర్ నుంచి రాజేశ్వరీ బదిలీపై వచ్చారు.

శంకరపట్నం తహసీల్దార్‌గా..

శంకరపట్నం: శంకరపట్నం తహసీల్దార్‌గా రమేశ్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన భాస్కర్ హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయానికి బదిలీ అయ్యారు. జమ్మికుంట రమేశ్‌బాబు శంకరపట్నంకు బదిలీపై వచ్చారు. డిప్యూటీ తహసీల్దార్ పార్థసారధి, ఆర్‌ఐలు, కార్యాలయ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం



హుజూరాబాద్: కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు



రామడుగు: మాట్లాడుతున్న ఎస్సై రాజు



శంకరపట్నం: పోటీలను ప్రారంభిస్తున్న క్రీడాకారులు

హుజూరాబాద్: మండలంలోని రాంపూర్ గ్రామం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం డీవైఎస్‌వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. గురువారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సారయ్య క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కబడ్డీ సెక్రెటరీ శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రెటరీ అంజయ్య, రవికుమార్, పీఈటీ భాగ్యలక్ష్మీ, క్యాంపు నిర్వాహకులు పర్శరాం, కోచ్ రాజ్‌కుమార్ తదితరులున్నారు.

రామడుగు: కష్టపడితే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్సై రాజు అన్నారు. రామడుగు జిల్లా పరిషత్తు పాఠశాల క్రీడా మైదానంలో గురువారం వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం క్రీడాకారులను ఉత్తమంగా తీర్చిదిద్దడానికి శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంట్ల వెంకట్‌రెడ్డి, కోచ్ సుంకె ఆశాలు, నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం ఆదర్శయూత్ ఆధ్వర్యంలో టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలను సీనియర్ క్రీడాకారులు ప్రారంభించారు. వేసవి సెలవుల దృష్ట్యా కేపీఎల్ –7 టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలను ఆదర్శయూత్ నిర్వహిస్తోంది. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు ఏనుగుల అనిల్, గాజుల శ్రీనివాస్, యూత్ కార్యదర్శి అభిలాష్, మోహీన్, ప్రవీణ్, చందు, మధుకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూలులో జమ్మికుంట టాప్

మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్



మాట్లాడుతున్న కమిషనర్ ఎండీ అయాజ్

జమ్మికుంట: పన్నుల వసూలులో జమ్మికుంట మున్సిపల్ టాప్‌లో నిలిచిందని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్రంలోని 13 కార్పొరేషన్లతో పాటు 151 మున్సిపాలిటీల్లో రాయితీ పన్నుల వసూల్ టార్గెట్ నిర్దేశించగా జమ్మికుంట మున్సిపల్ ఏప్రిల్‌లో ఐదుశాతం రాయితీతో రూ.3.45 కోట్లకు రూ.1.89 కోట్లు వసూల్ చేసి మొదటి స్థానంలో నిలిచిందని, ఆస్తి పన్ను వసూల్‌లో సీడీఎంఏ అధికారులు అభినందించారని, గత వార్షిక పన్నుల వసూలులో సైతం రాష్ట్రంలో మొదటి స్థానం దక్కించుకుందన్నారు. సీడీఎంఏ ద్వారా రూ.మూడు కోట్ల నిధులతో మున్సిపల్ అభివృద్ధి, పార్కులు ఏర్పాటుతోపాటు ఇతర పనులు చేపడుతామన్నారు. రాయితీ వసూల్‌లో ఆర్ఐ,ఆర్ఓ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది ప్రజలకు పన్నుల చెల్లించడం వల్ల కలిగే లాభాలను క్లుప్తంగా వివరించడం వల్ల మొదటిస్థానంలో నిలిచామని, పన్నుల వసూల్‌లో సహకరించిన మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ వర్తక, వాణిజ్య వ్యాపారులు, వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు, ప్రజలు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, ఆర్ఐ భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

హుజూరాబాద్: పట్టణ శివారులోని గణేశ్‌నగర్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఏఈ శ్రీనివాస్‌గౌడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని గణేశ్‌నగర్, బస్టాండ్, జమ్మికుంట రోడ్డు, ప్రతాపవాడ, మామిళ్లవాడ ఏరియాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు సీపీఐ మండల మహాసభ

చిగురుమామిడి: మండల కేంద్రంలోని ముస్కు రాజిరెడ్డి స్మారకభవనంలో శుక్రవారం సీపీఐ మండల మహాసభ నిర్వహించనున్నట్లు పార్టీ మండలశాఖ కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి గురువారం తెలిపారు. మహాసభలో మండలంలోని 17 గ్రామశాఖ సీపీఐ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి హాజరవుతారని లక్ష్మారెడ్డి తెలిపారు.

'పది' విద్యార్థులకు సన్మానం



మానకొండూర్‌రూరల్: వచ్చిన మార్కులతో విద్యార్థులు



రామడుగు: విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

మానకొండూర్‌రూరల్: పదిలో ఉత్తమ మార్కులు సాధించిన మండలంలోని పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులను, తల్లిదండ్రులను గురువారం టీచర్లు ఘనంగా సన్మానించారు. రిషిక 575, హర్షవర్ధన్ 558, తేజస్విని 535, ఎస్.అక్షయ 534, మనోజ్ఞ 531, సాయిహర్షిత 528, తనూజ వర్ధిని 519, మానిష్ 508, శ్రీహర్షిణి 507, రమ్యశ్రీ 502 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ పద్మశ్రీ కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రామడుగు మండల టాపర్ రితిక



రితిక

రామడుగు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని సునుగొండ రితిక 567 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు హెచ్ఎం పద్మజ తెలిపారు. గణితంలో వందకు వంద మా ర్కులు వచ్చాయన్నారు. రితికను ఎంఈవో అంబటి వేణు కుమార్, హెచ్ఎం, ఉపాధ్యాయులు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.

విద్యార్థులను అభినందించిన నరేందర్‌రెడ్డి

మండలంలోని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ స్కూల్ పదో తరగతి విద్యార్థులను గురువారం అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి. నరేందర్‌రెడ్డి అభినందించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బక్కశెట్టి హర్షిణి 574, భానుప్రకాశ్ 573, శరణ్య 568 మార్కులు సాధించారని సన్మానించారు.

శంకరపట్నం మండల టాపర్ వరుణ్‌తేజ్

శంకరపట్నం: పది ఫలితాల్లో బుర్ర వరుణ్‌తేజ్ 573 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు ప్రిన్స్‌పాల్ మాథ్యూ తెలిపారు. కేశవపట్నం ఆల్‌ఫ్రెడ్ నోబెల్‌స్కూల్‌లో చదివిన వరుణ్‌తేజ్ మండల టాపర్‌గా నిలవడంతో కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, ప్రిన్స్‌పాల్ అభినందించారు.

చల్లూరు విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

వీణవంక: మండలంలోని చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పది ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. విద్యార్థిని నిఖిత 562మార్కులు సాధించి నియోజకవర్గంలో మొదటి స్థానంలో నిలవడం పట్ల ప్రత్యేకాధికారి అభిలాశ్‌రెడ్డి, ఎస్సై తోట తిరుపతి అభినందించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 18 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఎం సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు సునిత, ఉమారెడ్డి, రాజేంద్రప్రసాద్, రామస్వామి, సుమాంజలి, తిరుపతి ఉన్నారు.



ఖాసీంపేటలో పోచమ్మ బోనాలు

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేటలో గురువారం యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా గ్రామ వీధుల గుండా ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. యాదవ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో 'అచీవర్స్' ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న అచీవర్స్ పాఠశాల యాజమాన్యం

కరీంనగర్: కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదల చేసిన ఎస్సెస్సీ ఫలితాల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ప్రథమ శ్రేణిలో వందశాతం ఉత్తీర్ణతతో ముందువరసలో నిలిచారు. 31 విద్యార్థుల్లో 22 మంది 500పైగా మార్కులు సాధించి సత్తా చాటారు. ఇద్దరు 572, నలుగురు 550 మార్కులు సాధించి అగ్రగామిగా నిలిచారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సీహెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రతిభ కనబర్చిన 'ఫండస్' విద్యార్థులు

కరీంనగర్: పదో తరగతి ఫలితాలలో ఫండస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. 565మార్కులతో మహావిష్ ఫిర్దోస్, 561 హర్ష వర్ధన్, 560 రియన్ అలీ ఉత్తమ మార్కులు సాధించారని పాఠశాల డైరెక్టర్ గోపు సుశాంక్ రెడ్డి తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విజ్ఞాన సముపార్జనయే లక్ష్యంగా ముందుకెళ్తున్న పాఠశాలగా, ఎల్‌కేజీ నుంచి 10వ తరగతి వరకు ఒకే పాఠశాలలో చదివి ప్రఖ్యాత ఐఐటీ,ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో సీట్లు సాధిస్తున్న (ఏకైక)విద్య సంస్థగా గుర్తింపు పొందామని పాఠశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

'పది'లో 'విశ్వశాంతి' విజయభేరి

కరీంనగర్: పదో తరగతి ఫలితాల్లో కరీంనగర్‌లోని విశ్వశాంతి ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయభేరీ మోగించారు. మొత్తం 600 మార్కులకు 500 మార్కులకు పై సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రమేశ్, డైరెక్టర్లు ఆంజనేయులు, రాజేశ్, గిరిధర్ తోపాటు ఉపాధ్యాయులు గురువారం అభినందించారు.

ప్రమాణ స్వీకారం

కరీంనగర్‌టౌన్: అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ 11వ క్యాబినెట్ ప్రమాణ స్వీకారం గురువారం కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో ఘనంగా నిర్వహించారు. అతిథిగా హాజరైన డాక్టర్ బి.తిరుపతిరాజు నూతన జిల్లా గవర్నర్ల ప్రమాణ స్వీకారాన్ని ప్రారంభించగా.. ఇంజినీర్ బాల గంగాధర శాస్త్రి, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ నిర్వహించారు. నూతన జిల్లా గవర్నర్లుగా పోలు సత్యనారాయణ చెర్మల వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పసుల సతీశ్‌కుమార్, కోలా అన్నారెడ్డి, బొజ్జ మధుసూదన్, ద్యావల వేణు కుమార్, మోర అంజయ్య, లింగమూర్తి, మమిడి ఈశ్వరయ్య, కుమారస్వామి, నంగారి కృష్ణమోహన్, భూపతి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అభినందన

కరీంనగర్‌రూరల్: కరీంనగర్‌రూరల్ మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎన్.రాజేశ్‌ను గురువారం మీ సేవ కేంద్రాల నిర్వాహకుల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వేముల అశోక్, ఆవారి రమేశ్, పాలకొండ సత్యనారాయణ, విజయ్‌కుమార్, బట్టు రాజేందర్, మెరుగు శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.